# హత్యా రాజకీయాలను సహించం

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోడికత్తి డ్రామా అంటూ మాట్లాడటం సిగ్గుచేటు
- కాంగ్రెస్, బీజేపీలు పక్కా ప్లాన్‌తోనే ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయించాయి
- బీఆర్‌ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి


ఆర్సీపురంలో మీడియాతో మాట్లాడుతున్న భూపాల్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, తదితరులు

రామచంద్రాపురం, నవంబర్ 1: కాంగ్రెస్, బీజేపీలు ప్రజల్లో గందరగోళం సృష్టించి ఓట్లు దండుకోవడానికి హత్యా రాజకీయాలకు పూనుకున్నాయని, ఇది మంచి పద్ధతి కాదని, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన కత్తి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వి.భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆర్సీపురం డివిజన్‌లోని లక్ష్మీగార్డె న్స్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన కత్తి దాడిని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోడికత్తి డ్రామా అంటూ వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. 1991లో ముఖ్యమంత్రి చెన్నారెడ్డిని దించేందుకు మత కల్లోలాలు సృష్టించి 400 మందిని బలితీసుకున్న చరిత్ర కాంగ్రెస్‌కు ఉన్నదని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ స్వరాష్ట్ర సాధనకు 14 ఏండ్లు అహింసామార్గంలో ఉద్యమం చేశారన్నారు. సీఎం కేసీఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు క్రమశిక్షణతో మెలుగాలని నేర్పించారని, బీఆర్‌ఎస్ శ్రేణులు తలుచుకుంటే కాంగ్రెస్, బీజేపీలు కనుమరుగవుతాయని హెచ్చరించారు. ఇప్పటికీ సహనంతోనే ఉన్నామని, ఇలాంటి ఘటనలు పునరావృతం సహించేది లేదన్నారు. బీఆర్‌ఎస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోనే అఖండ మెజార్టీతో బీఆర్‌ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పానగేశ్, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, యూత్ అధ్యక్షుడు నర్సింహ, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఏఎంసీ డైరెక్టర్‌లు ఐల్లేశ్, సత్యనారాయణ, ప్రమోద్‌గౌడ్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, యాదగిరియాదవ్, జగన్నాథ్‌రెడ్డి, బేకుయాదయ్య, దేవేంద్రాచారి, నర్సింగ్‌రావు, కృష్ణకాంత్ ఉన్నారు.

# పల్లెపల్లెనా ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యంపైనే చర్చ

- ప్రచారానికి వెళ్లిన బీఆర్‌ఎస్ నేతలతో ఆరా
- మనసుగల్ల నాయకుడు బాగుండాలని ప్రజల దీవెన


గోసాన్‌పల్లిలో ప్రచారానికి వెళ్లిన బీఆర్‌ఎస్ నేతలతో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్య వివరాలపై ఆరా తీస్తున్న మహిళలు

దుబ్బాక, నవంబర్ 1: ఎక్కడికి వెళ్లినా.. ప్రతి నోటా దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాటే. నలుగురు కలిస్తే ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం గురించే చర్చ. ఆయనెలా ఉన్నాడో.. చిన్న పేగును కొంత తీసేయటంతో ఎంత అవస్థ పడుతున్నాడో, దవాఖానల మంచిగయి బయటకు రావడానికి ఎన్ని రోజులు పడుతుందో, దుబ్బాకకు ఎప్పుడు వస్తాడో అంటూ ఆరా తీస్తూ ఆయన రాక కోసం నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు. మరోపక్క ఎన్నికల నామినేషన్ సమయం దగ్గర పడుతున్నది. ఆయన తరపున నామినేషన్ ఎవరు వేస్తారూ? ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా గ్రామాల్లో ప్రచారానికి వెళ్లిన గులాబీ శ్రేణులను ప్రజలు ఆయన ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు. చీమకు సైతం హాని చేయని మంచి మనసున్న నాయకుడు త్వరగా కోలుకోవాలని దీవెనలు ఇస్తున్నారు.

### దాడి కలచివేసిందని వేదన

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నంపై నియోజకవర్గ ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఎక్కడికి వెళ్లినా ప్రభాకరన్న ఎలా ఉన్నాడో అంటూ మాట్లాడుకుంటున్నారు. పల్లెల్లో నలుగురు మహిళలు కలిస్తే.. వారి నోటినుంచి మొదటగా వచ్చే మాట ఎంపీ గురించే ఉంటున్నాయి. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి వీడియోలను టీవీలు, ఫోన్‌లలో చూశాం.. వాటిని చూస్తే మనసు కలిచివేసిందంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసం మంచి నాయకున్ని సంపాలనుకుంటరా.. ఆ దొంగలను ఇడిసిపెట్టద్దంటూ మరికొందరూ మండిపడుతున్నారు. బుధవారం దుబ్బాక మండలంలోని గోసాన్‌పల్లి, రఘోత్తంపల్లి గ్రామాల్లో ప్రచారానికి వెళ్లిన బీఆర్‌ఎస్ నాయకులను ఆయా గ్రామాల ప్రజలు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తమ ఓటు ఎటూ పోదని, కారు గుర్తు, కేసీఆర్ సారుకే వేస్తామంటూనే.. ప్రభాకర్‌రెడ్డి సారు మంచిగయి ఎపుడు వస్తారని, ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్నారు. గోసాన్‌పల్లిలో ప్రచారానికి వచ్చిన బీఆర్‌ఎస్ నాయకులను వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతులు, కూలీలు ఎంపీ సారు ఎలా ఉన్నాడని, ఆయన కోలుకునేందుకు ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని అడిగి తెలుసుకున్నారు. రఘోత్తంపల్లిలో బీడీ కార్మికులు, ఇతర మహిళలు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం గురించి చర్చించుకున్నారు. అటుగా వచ్చిన బీఆర్‌ఎస్ నేతలతో ఎంపీ ఆరోగ్యంపై ఆరా తీశారు.

## గడపగడపకూ గులాబీ దళం


అందెలో ఇంటింటి ప్రాచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 1: కల్లాకపటం తెలియని నాయకుడు సౌమ్యుడూ బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రజలు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటీసీ సూకురి లక్ష్మీలింగం, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అభ్యర్థించారు. కత్తి పోటుకు గురై యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బుధవారం కొండాపూర్, అందె గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశాంతిని సృష్టించి గెలవాలనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు ఎన్ని కుతంత్రాలు పన్నినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. దేవుడి దయ వల్ల ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పెద్ది కవితారాజు, చుక్క శంకర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, ఎంపీటీసీ బుంగారి లలితాసత్యం, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఏఎంసీ మాజీ చైర్మన్లు సత్యనారాయణ, బాపురెడ్డి, నాయకులు భూపతి గౌడ్, రాజమహేందర్ రెడ్డి, బైరయ్య, ఐలయ్య, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే

ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నేతల ఇంటింటి ప్రచారం


రఘోత్తంపల్లిలో ఎన్నికల ప్రచారంలో జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

దుబ్బాక, నవంబర్ 1: దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే అని, బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని బీఆర్‌ఎస్ దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం దుబ్బాక మండలం గోసాన్‌పల్లి, రఘోత్తంపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే రఘునందన్ ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రభాకర్‌రెడ్డిపై దాడి ఘటనపై కోడికత్తి, మొండికత్తి అంటూ బీజేపీ నాయకులు ఎగతాళి చేయటం బాధకరమన్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి అందరినీ కలచివేసిందన్నారు. కార్యక్రమంలో గోసానపల్లి సర్పంచ్ దొందడి లక్ష్మీనారాయణరెడ్డి, ఆకారం ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మీనారాగౌడ్, వైస్ ఎంపీపీ అస్క రవి, తిమ్మాపూర్ ఎంపీటీసీ మాధవి, సర్పంచ్‌లు కుమ్మరెంకు కుమార్, గుండ శంకర్, నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, సిద్దిరాములు, మల్లయ్య, కిషన్, సురేశ్, తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డి, హరిబాబు, మోహన్‌రెడ్డి, కొంగరి రాజయ్య, నారాగౌడ్, హైమద్, నర్సింలు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

రాయపోల్, నవంబర్ 1: సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 30 మంది నాయకులు బుధవారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అన్నారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దుబ్బాక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండా రెపరెపలాడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ శ్యామలాకుమార్, నాయకులు వెంకట్‌రెడ్డి, సంబగ యాదగిరి, ఎండీ షాదుల్లా, హనుమంత్, బాలకృష్ణ, శ్రీశైలం పాల్గొన్నారు.

# చావుబతుకుల్లో ఉన్న వ్యక్తిపై విమర్శలా..


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ తొగుట మండల అధ్యక్షుడు రాంరెడ్డి

తొగుట, నవంబర్ 1: చావు కోరల్లోకి వెళ్లి బయటకు వచ్చి యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న మెదక్ ఎంపీ, బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి మండిపడ్డారు. తొగుటలో బుధవారం ఆయన మాట్లాడుతూ పుట్టిన గడ్డపై రుణం తీర్చుకోవడానికి ఎంపీ పదవిని పక్కనబెట్టి ఎమ్మెల్యేగా బరిలో ఉన్న ప్రభాకర్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో గెలిచే దమ్ములేకనే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలు చేస్తున్నాయన్నారు. చేగుంటలో గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించే బూత్ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. క్లిష్ట సమయంలో దుబ్బాక ప్రజలు ప్రభాకర్‌రెడ్డికి అండగా నిలవాలని బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, నాయకులు ఐలయ్య, నర్సింహులు, వెంకట్‌రెడ్డి, యాటెల్లి గణేశ్ పాల్గొన్నారు.

## ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలి


దుబ్బరాజేశ్వరాలయంలో పూజలు చేస్తున్న చౌదర్‌పల్లి సర్పంచ్

దుబ్బాక, నవంబర్ 1: బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని బుధవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదర్‌పల్లి దుబ్బరాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ప్రజల మధ్యలోకి రావాలని దుబ్బరాజేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రామానుజం, శ్రీనివాస్, దుబ్బరాజం ఉన్నారు.